# ఇచ్చోడలో తిరంగా ర్యాలీ





ఇచ్చోడ రూరల్ మే 25, (ప్రజా జ్యోతి) ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కదం బాబా రావు పటేల్ ఆధ్వర్యం లో ఆపరేషన్ సిందూర్ కు మ ద్దతుగా తిరంగా ర్యాలీ నిర్వ హించారు. మండల కేంద్రంలో స్థానిక హనుమాన్ సాయి ఆల యం నుండి అంబేద్కర్ చౌక్ వరకు నినాదాలు చేస్తూ పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎంపీ గొడం నగేష్ మాట్లాడుతూ మ న అఖండ భారతావని పై దు శ్చర్యకు పాల్పడిన పాకిస్థాన్ కు భారత ప్రధాని నరేంద్ర మో డీ సారథ్యంలో 3 రోజుల లోనే కాళ్ళ బేరానికి వచ్చేలా చేయ డం జరిగిందని, ఎల్లవేళలా దేశం పై దృష్టి పెట్టే తీవ్రవాదు లను అరికట్టే భాధ్యత ప్రతి భా రతీయుని పై ఉందని ఈ సంద ర్భంగా అన్నారు. ఈ కార్యక్ర మంలో బిజెపి జిల్లా అధ్యక్షు డు పతంగి బ్రహ్మానంద్, ఉపా ధ్యక్షులు గుమ్మడి భీమ్ రెడ్డి, మాధవరావు ఆమ్టే, బిజెపి రా ష్ట్ర నాయకుడు ముస్తాపూరి అశోక్, బీజేపీ జిల్లా ప్రధాన కా ర్యదర్శి ఆడే మానాజి, జిల్లా కార్యదర్శి కొల్లూరు చంద్రశేఖర్, బీజేపీ జిల్లా మహిళా నాయకు లు, వివిధ మండలాల అధ్యక్షు లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పా ల్గొన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై పిడియాక్ట్ నమోదు చేయాలి

**రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న**

ఇచ్చోడ రూరల్, మే 25, (ప్రజా జ్యోతి) మారుమూల గ్రామాలల్లోని సబ్ డీలర్లు నకిలీ పత్తి విత్త నాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని రై తు స్వరా జ్య వేదిక జిల్లా అ ధ్యక్షుడు సంగెపు బొర్రన్న డి మాండ్ చేశారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలో రైతులతో కలిసి మారుమూల గ్రామాలల్లో అమాయక రైతు లను నమ్మించి నకిలీ పత్తి విత్త నాలు అంటగట్టిన వారిపై కఠి నంగా చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు.సంక్షోభంతో కూరుకున్న వ్యవసాయం రం గాన్ని ప్రోత్సహించకుండా, మం డల కేంద్రాలల్లోని మార్కెటింగ్ చేస్తున్నా, గ్రామీణ ప్రాంతంలో ఉన్న సబ్ డీలర్లు కలిసి రైతు లకి అప్పురూపేణా కొంత వర కు ఆర్థిక సహాయం చేస్తు చా టు మాటున మారుమూల గ్రా మీణ అమాయక రైతులను ఆ సరాగా చేసుకొని నకిలీ పత్తి విత్తనాలు అంటగడుతున్న దృశ్యాలు జిల్లాలో కోకొల్లలుగా ఉన్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామీ ణ ప్రాంతాలల్లోని సబ్ డీలర్ల పైనా నిఘ పెట్టవలసిన అవస రం ఉందని ఆయన అన్నారు. ప్రధానంగా వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం మూలం గానే నకిలీ పత్తి విత్తనాలు మార్కెట్లో విచ్చాల విడిగా అమ్ముడు బోతున్నాయని ఆ యన అన్నారు. నకిలీ పత్తి వి త్తనాలు అమ్ముతున్నా వారిపై నిఘాపెట్టి విజిలెన్స్ అధికారు లు, టాస్క్ ఫోర్స్ అధికారుల పర్యవేక్షన లోపం కనిపిస్తుంద ని, ఇక నుండి నకిలీ పత్తి విత్త నాలు అమ్మిన వారిపై పీడీ యాక్ట్ ని నమోదు చేసి, మిగి తావారు అమ్మకుండా చర్యలు తీసువలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇందులో పాల్గొన్న రైతులు అనిల్, మో హన్, మాణిక్ రావ్, ఎస్ కె సలీమ్, తదితరులు ఉన్నారు.



## అండర్ పాస్ బ్రిడ్జిలో వరద నీరు

బెల్లంపల్లి, మే 25(ప్రజాజ్యోతి) మంచిర్యాల్ జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూరు మండలంలోని కాసిపేట రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి చిన్నపాటి చెరువును తలపిస్తుంది శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రైల్వే అండర్ పాస్ లో వరద నీరు భారీగా చేరింది. వరద నీటికి తోడు మురికి నీరు వెళ్లే పైపులైన్ పూడుకుపోవడంతో వాటర్ తో అండర్ పాస్ బ్రిడ్జి జలమయమైంది. దీంతో పలు గ్రామాల వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## మానవ హక్కుల సంరక్షణకు పాటుపడాలి

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**మానవహక్కుల సంఘం నూతన కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ**

ఆదిలాబాద్ బ్యూరో మే 25, (ప్రజా జ్యోతి) నేటి సమాజంలో మానవ హక్కులు ఉల్లంఘనకు గురి కాకుండా వాటి సంరక్షణకు కమిటీ సభ్యులు పాటుపడా లని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ స్పష్టం చేశారు. మానవ హక్కుల సంఘం జిల్లా కమిటీ నూతన సభ్యుల ఎన్నిక సందర్భంగా ఆయన ఆ సభ్యులకు గుర్తింపు కార్డులను ఆయన నివాసంలో పంపిణీ చేశారు.అఖిల భారత మానవ హక్కుల సంఘం ఆది లాబాద్ జిల్లా 0465 కమిటీ అధ్యక్షునిగా అంబేకర్ పాండు రంగ్ ను అఖిలభారత మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎం యు దువా చేతుల మీదుగా నియ మించబడిన ఈ కమిటీ సభ్యు ల కు జాతీయ కమిటీ జారిచేసి న గుర్తింపు కార్డులు ఆదిలాబా ద్ జిల్లా అఖిలభారత మానవ హక్కుల సంఘం ను అదిలా బాద్ ఎంపీ గోడం నగేష్ చేతు ల మీదుగా ధ్రువ పత్రం తో పా టు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. మానవ హక్కుల సం ఘం సభ్యులు గా జాదవ్ ప్రహ్లా ద్ ఏనుగు శివారెడ్డి, న్యాయ వాది దమ్ముపాల్, దేగల శంకర్, సునీల్, సాగర్, కాళ్లపెంటన్న, షేక్ హబీబ్, భోజ రెడ్డి, సంతో ష్, మధుకర్, మనోజ్ లను క మిటీ సభ్యులు గా ని యమిం చన సందర్భంగా వారికి కార్య వర్గం గుర్తింపు కార్డులు జారీ చేశారు. దీంతో పాటు నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఎం పి మాట్లా డుతూ హక్కులు ఉల్లంఘన జరిగితే మానవ హక్కుల పరి రక్షణకు ఈ కమిటీ పాటు పడుతుం దని అన్నారు.



## మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు

బెల్లంపల్లి, మే 25(ప్రజాజ్యోతి) టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహేష్ గౌడ్ పదవి చేపట్టిన అనంతరం యువకులు, మహిళలకు ప్రాధాన్యమిస్తూ వారు చురుకుగా పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేలా చూస్తున్నారని పేర్కొన్నారు.



## మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

బెల్లంపల్లి, మే 25(ప్రజాజ్యోతి) మోడీ క్యాంటీన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని పలు ఏరియాలో శుక్రవారం రాత్రి సేవా కార్యక్రమాలు నల్లుల సంగీత నిర్వహించారు.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో బాధపడుతున్న వారికి రైల్వే స్టేషన్, కాంటా చౌరస్తా వద్ద ఉప్మా, గొడుగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోడీ క్యాంటీన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుంది



బెల్లంపల్లి, మే 25 (ప్రజాజ్యోతి) ప్రభుత్వ ఉద్యోగాల్లో పదోన్నతితో మరింత బాధ్యత పెరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్ పేర్కొన్నారు. బెల్లంపల్లి సర్కిల్ పరిధిలోని పలువురు కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందగా శనివారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని అభినందించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి వినోద్ కుమార్, శ్రీధర్ మరియు తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్ నుంచి శ్రీనివాస్, మురళిలు పదోన్నతి పొందారు.

